క్లుప్తంగా

సీనియర్ సిటిజన్లకు సత్కారం



సీనియర్ సిటిజన్లను సత్కరిస్తున్న ఆర్డీఓ అప్పారావు,తహసీల్దార్ సురేష్

చీపురుపల్లి: సీనియర్ సిటిజన్లను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆర్డీఓ ఎం.అప్పారావు అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పట్టణంలో ఎంపిక చేసిన పలువురు సీనియర్ సిటిజన్లను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోఆదివారం సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 1న సీనియర్ సిటిజన్లను సత్కరించుకోవాలని ఎన్నికల కమిషన్ ఆదేశించిందన్నారు. తహసీల్దార్ ఎం.సురేష్, ఎన్నికల డీటీ శ్రీనివాసరావు, సీనియర్ సహాయకుడు గౌతమ్, వీఆర్ఓ సురేష్ పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సహాయం



బాధితుడికి నగదు అందజేస్తున్న గుర్ల ఎస్ఐ హరిబాబునాయుడు

చీపురుపల్లి: స్థానిక వంగపల్లిపేటకు చెందిన వెంపడాపు గొల్లబాబు ప్రమాదంలో వెన్నుముక విరిగిపోవడంతో గత ఆరు సంవత్సరాలుగా మంచానికే పరిమితమయ్యారు. గుర్ల ఎస్ఐ ఎస్.హరిబాబునాయుడు బాధితుడి నివాసానికి ఆదివారం వచ్చి గుర్ల ఏఎస్ఐ బెల్లాన కామేశ్వరరావు సమకూర్చిన రూ.5 వేలును ఆయనకు అందజేశారు. ఎంపీటీసీ గిరడ రాందాసు, నాయకులు జె.అప్పలనాయుడు, వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమానికి వాషింగ్ మెషిన్ల అందజేత



అనాథ ఆశ్రమానికి వాషింగ్ మెషిన్లను అందజేస్తున్న యూనియన్ బ్యాంకు రీజనల్ మేనేజర్ మాధురి, తదితరులు

బొండపల్లి: ఒంపల్లి గ్రామంలోని బ్రైట్ ఫ్యూచర్ అనాథ ఆశ్రమంలోని పిల్లల కోసం రెండు వాషింగ్ మెషిన్లను గొట్లాం యూనియన్ బ్యాంకు బ్రాంచ్ తరఫున యూనియన్ బ్యాంకు రీజనల్ మేనేజర్ మాధురి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనాథలను ఆదుకోవడంలోనే తృప్తి ఉందని, ప్రతి ఒక్కరూ సాయం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. గొట్లాం యూనియన్ బ్యాంకు మేనేజర్ పి.మల్లేశ్వరరావు, గొట్లాం పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ చైర్మన్ మహంతి రమణ, ఒంపల్లి, వేంద్రాం గ్రామాల సర్పంచ్‌లు లండా నారాయణమ్మ, కర్రోతు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


ఆలయానికి బీరువా బహూకరణ



రూ.34 వేల విలువైన బీరువాను బహూకరిస్తున్న దాతలు

చీపురుపల్లి: పట్టణంలోని కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానానికి స్థానికులు బాసిన శ్రీకాంత్, అరుణరాణి దంపతులు రూ.34 వేల విలువైన బీరువాను ఆదివారం బహూకరించారు. బీరువాను ఆలయ కమిటీ వైస్ చైర్మన్ సూరు కుమార్, ప్రధాన అర్చకులు ఆరవెల్లి రవిశర్మకు అందజేశారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు

జామి: విజినిగిరి గ్రామంలో 25 మంది నిరుపేద ఒంటరి మహిళలకు హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఆ సేవాసంస్థ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొవ్వాడ సన్యాసినాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కిలారి శ్రీనివాసరావు, కమిటీ మెంబర్లుపాల్గొన్నారు.

మూఢనమ్మకాలను విడనాడాలి

గంట్యాడ: అనేక అనర్థాలకు దారితీసే మూఢ నమ్మకాలను ప్రజలు విడనాడాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బ్రహ్మారెడ్డి సూచించారు. వసంత గ్రామంలో ఆదివారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ మూఢనమ్మకాలకు పోయి చాలా మంది ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని తెలిపారు. సిల్లింగి, చేతబడులు చేస్తున్నారని గ్రామాల్లో కొందరిపై నిందలు మోపి దాడులకు కూడా పాల్పడుతున్నారని చెప్పారు. ఆధునిక యుగంలో కూడా ఇలాంటివి నమ్మడం అవివేకం అన్నారు. జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత..

మనందరి బాధ్యత

- 'స్వచ్ఛతా హీ సేవ'లో ప్రజాప్రతినిధులు, అధికారులు
- చీపురుపల్లిలో శ్రమదానం చేసిన జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన



చీపురుపల్లి: చీపురుపల్లి సీహెచ్‌సీ ఆవరణలో చెత్తను ఎత్తుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని, పరిశుభ్రత పాటించడం ద్వారా చాలా వరకు వ్యాధులకు దూరంగా ఉండవచ్చని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమంలో భాగంగా చీపురుపల్లి, గజపతినగరం,ఎస్.కోట నియోజకవర్గాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రులు, గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు ఉత్సాహంగా ఆదివారం శ్రమదానం చేశారు. పిచ్చిమొక్కలు, చెత్తను తొలగించారు. చీపుర్లుపట్టి వీధులు, రోడ్లను ఊడ్చారు. చీపురుపల్లిలో నిర్వహించిన ర్యాలీ, సీహెచ్‌సీ వద్ద శ్రమదానంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, చీపురుపల్లి పట్టణంలోని వంగపల్లిపేటలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎస్.కోట మండలంలోని మూలబొడ్డవరలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



చీపురుపల్లి: చీపురుపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు



చీపురుపల్లి: వంగపల్లిపేటలో నిర్వహించిన 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్



శృంగవరపుకోట: మూలబొడ్డవర పంచాయతీ కార్యాలయం వద్ద పిచ్చి మొక్కలు తొలగిస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు, తదితరులు



వేపాడ: ఎంపీడీఓ కార్యాలయం వద్ద తుప్పలు తొలగిస్తున్న ఎంపీపీ సత్యవంతుడు, డీసీసీబీ చైర్మన్ వెంకట చినరామునాయుడు



బొండపల్లి: మండల కార్యాలయాల వద్ద తుప్పలు లొలగిస్తున్న ఎంపీపీ చలంనాయుడు, అధికారులు



గుర్ల: గుర్లలో రోడ్లను ఊడ్చుతున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, నాయకులు సన్యాసినాయుడు, తదితరులు



కొత్తవలస: పెందుర్తి-కొత్తవలస రోడ్డులో తుప్పలు తొలగిస్తున్న కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ రామస్వామి, తదితరులు



లక్కవరపుకోట: పరిశుభ్రతపై ఎంపీడీఓ కార్యాలయంలో అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ జ్ఞానేశ్వరరావు



మెరకముడిదాం ఎంపీడీ కార్యాలయ ఆవరణను శుభ్రం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు



కొత్తవలస:అడ్డూరువానిపాలెం కేజీబీవీలో చెత్త ఊడ్చుతున్న ఎంఈఓ శ్రీదేవి, ఉపాధ్యాయినులు



గంట్యాడ:పెదవేమలిలో రోడ్డును శుభ్రం చేస్తున్న ప్రజాప్రతినిధులు, స్థానికులు



గంట్యాడ: ఎంపీడీఓ కార్యాలయం వద్ద చెత్తను తొలగిస్తున్న ఎంపీపీ హైమావతి,జైహిందకుమార్, తదితరులు



గజపతినగరం: బాలుర హైస్కూల్‌లో శ్రమదానం చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, వలంటీర్లు



దత్తిరాజేరు: మరడాంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఈఓపీఆర్డీ వాణిశ్రీ, సచివాలయ సిబ్బంది



జామి: భీమసింగి ఆర్వోబీపై చెత్తను తొలగిస్తున్న ఎంపీడీఓ సతీష్ తదితరులు



శృంగవరపుకోట: ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో చెత్త తొలగిస్తున్న ఉద్యోగులు



శృంగవరపుకోట: ఎస్.కోట ఆర్టీసీ కాంప్లెక్స్‌లో శ్రమదానం చేస్తున్న డీఎం రమేష్ తదితరులు



జామి: గొడికొమ్ము పాఠశాల వద్ద పిచ్చి మొక్కలు తొలగిస్తున్న గ్రామస్తులు



బొండపల్లి: గొట్లాం స్కూల్ ఆవరణను శుభ్రం చేస్తున్న ప్రజాప్రతినిధులు,సచివాలయ ఉద్యోగులు



శృంగవరపుకోట: సీతంపేటలో శ్రమదానం చేస్తున్న బీజేపీ నేతలు

సైనికుల సేవలు ఎనలేనివి

- జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

చీపురుపల్లి: ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశ ప్రజల ప్రాణాలకు రక్షణగా సరిహద్దుల్లో సేవలందిస్తున్న సైనికుల సేవలు ఎనలేనివని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గొల్లలములగాం గ్రామానికి చెందిన కె.ఏ.నాయుడు బీఎస్ఎఫ్ విభాగంలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందారు. పట్టణంలోని రాధామాధవ ఫంక్షన్ హాల్‌లో ఆయన సన్మాన సభను గొల్లలములగాం గ్రామస్తులు ఆదివారం నిర్వ హించారు. అతిథిగా హాజరైన జెడ్పీ చైర్మన్ కె.ఏ.నాయుడు దంపతులను సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ సుదీర్ఘ కాలం బీఎస్ఎఫ్‌లో సేవలందించిన కె.ఏ.నాయుడును యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, కరిమజ్జి శ్రీనివాసరావు, బెల్లాన త్రినాథ్, రిటైర్డ్ డీఈఓ మీసాల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



బీఎస్ఎఫ్ విశ్రాంత ఇన్‌స్పెక్టర్ నాయుడు దంపతులను సత్కరిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

రూ.10 లక్షలతో వాకింగ్ ట్రాక్ నిర్మాణం

చీపురుపల్లి: స్థానిక జి.వి.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం ఆవరణలో వాకింగ్‌ట్రాక్ నిర్మాణానికి విజయ నగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తన ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ.10 లక్షలు మంజూరు చేశారు. ఈనిధులతో వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి ఎంపీ తనయుడు వంశీకృష్ణ ఆదివారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల మైదానంలో రన్నింగ్, వ్యాయామం చేసుకునే యువతకు, వాకింగ్ చేసుకునే పెద్దల కోసం ఈ ట్రాక్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి మైదానంలో యువత, ఉద్యోగులు రోజూ జాగింగ్, వాకింగ్, వ్యాయామం చేసుకుంటున్నారని, ప్రధానంగా ఆర్మీ, పోలీస్, బీఎస్ఎఫ్ వంటి ఉద్యోగ అవకాశాల కోసం యువత ఇక్కడ శిక్షణ పొందుతున్నారని చెప్పారు. ఇటీవల పలువురు యువకులు ఎంపీ చంద్రశేఖర్‌ను కలిసి వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టాలని ఇటీవల కోరారని, వారి కోరిక మేరకు ఎంపీ రూ.10 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గిరడ రాందాసు, ఇప్పిలి తిరుమల, కరణపు ఆది, కింతలి మధు, మజ్జి శంకర్, బూరాడ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న వంశీకృష్ణ

లారీ బోల్తా

వేపాడ: మండలంలోని వావిలపాడు గ్రామ సమీపంలో అనంతసారవ చెరువు వద్ద ఆదివారం ఓ లారీ అదుపుతప్పి రోడ్డుపై నుంచి పొలాల్లోకి బోల్తా కొట్టింది. స్థానికులు తెలిపిన వివరాలు...మహారాష్ట్ర నుంచి కోళ్ల ఫారాలకు దాణా తీసుకొస్తున్న లారీ ..వెనుక నుంచి వస్తు మరో లారీకి దారి ఇచ్చే క్రమంలో అదుపుతప్పి బోల్తా పడింది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

గజపతినగరం: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మండలస్థాయి పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అధ్యక్ష తన సోమవారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల ప్రజాప్రతి నిధులు సచివాలయ, జేసీఎస్ కన్వినర్లు, నాయకులు హాజరు కావాలని కోరారు.

5న కోమటిపల్లిలో..

దత్తిరాజేరు: వైఎస్సార్‌సీపీ మండల విస్తృతస్థాయి సమావేశాన్ని ఈనెల 5వ తేదీన కోమటిపల్లిలో నిర్వహించేందుకు ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాపాక కృష్ణమూర్తి ఆదివారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 35 గ్రామ పంచాయతీల నాయకులతో నిర్వహించే సమావేశానికి ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య హాజరు కానున్నారని చెప్పారు.

వినాయక నిమజ్జనంలో అపశృతి

- గుండెపోటుతో వ్యక్తి మృతి



ఎల్.రాంబాబు(ఫైల్)

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి పట్టణంలోని జె-టైపు(కార్మికుల) కాలనీలో ఆదివారం సాయంత్రం వినాయక నిమజ్జనంలో అపశృతి చోటుచేసుకుంది. ఊరేగింపు నిర్వహిస్తున్న సమయంలో కమిటీ సభ్యుడు లింగంపల్లి రాంబాబు(45) గుండెపోటు రావడంతో మృతి చెందాడు.స్థానికులు తెలిపిన వివరాలు.. వినాయక నిమజ్జనం ఊరేగింపులో రాంబాబుకు గుండెపోటు రావడంతో చీపురుపల్లిలో ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం విజయనగరం తీసుకువెళ్లేందుకు సిద్ధమవుతుండగా మృతి చెందాడు. నిమజ్జన కార్యక్రమం లో ఏర్పాటు చేసిన డీజే సౌండ్స్ వల్లే ఆయనకు గుండెపోటు వచ్చిందని పలువురు స్థానికులు అనుమానిస్తున్నారు. ఎస్ఐ ఎల్.దామోదరరావు మాట్లాడుతూ వినాయక నిమజ్జన ఊరేగింపు సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభమైందని, వినాయక విగ్రహాన్ని ఎత్తుతున్న సమయంలో రాంబాబుకి గుండెపోటు రావడంతో చీపురుపల్లిలోని ఓ ఆస్పత్రికి తరలించారని, ఆయన అక్కడే మరణించారని తెలిపారు. డీజే సౌండ్స్ ప్రభావం వల్లే గుండె పోటు వచ్చి ఉండకపోవచ్చని పేర్కొన్నారు.

దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి

శృంగవరపుకోట: ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత జేసీఎస్ కన్వి నర్లు, సోషల్‌మీడియా ప్రతినిధులపై ఉందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాల యం లో నియోజకవర్గంలోని అయిదు మండలాల జేసీఎస్ కన్వినర్లు, సోషల్‌మీడియా ప్రతినిధులతో ఆదివారం ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేదల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అలాగే అనేక అభివృద్ధి పనులు చేసిందని చెప్పారు. ఎల్లో మీడియా ప్రభుత్వంపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు.

గడప గడపకూ సంక్షేమం..

పార్టీలకతీతంగా.. ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని గజపతినగరం, ఎస్.కోట ఎమ్మెల్యేలు బొత్స అప్పలనరసయ్య, కడుబండి శ్రీని వాసరావు అన్నారు. గజపతినగరం మండలంలోని ముచ్చర్ల గ్రామంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య, వేపాడ మండలంలోని బొద్దాం సచివాలయం పరిధి కొత్తబొద్దాం, గళ్లవారికల్లాలు, సంతతోటలో ఎమ్మెల్యే శ్రీనివాసరావు ఆదివారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. స్థానిక, మండల ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యలను త్వరితగతి పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

– మెంటాడ(గజపతినగరం రూరల్)/ వేపాడ



మెంటాడ(గజపతినగరం రూరల్): ముచ్చర్ల మహిళకు పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య



వేపాడ: బొద్దాంలో మహిళకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు